విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త


ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శనివారం 28 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00

## మెరుగైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యం: సీఎం




**మన వార్త** క్యాన్సర్ ట్రీట్‌మెంట్ పేదల కు భారంగా మారుతున్నదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.క్యాన్సర్‌కు సంబంధించిన వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. హెల్త్ రికార్డులు లేకపోవడంతో తరుచూ టెస్టులు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తున్నదన్నారు. అందుకే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.హైదరాబాద్ విద్యానగర్‌లోని దుర్గాబాయి దేశ్?ముఖ్ హాస్పిటల్ (డీడీహెచ్)లో రెనోవా క్యాన్సర్ సెంటర్‌ను వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఎమ్మెల్సీ షబ్బీర్ అలీతో కలిసి సీఎం రేవంత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో డిజిటల్ హెల్త్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు గుర్తింపు పొందిన ఎన్జీవో ఆర్గనైజేషన్లతో త్వరలో వైద్య శాఖ మంత్రి సమావేశం ఏర్పాటు చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్యం అందించే ప్రక్రియలో అందరినీ భాగస్వాములను చేస్తామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగ అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు రెనోవా హాస్పిటల్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.

# అలా ఎలా కూలుస్తారు..

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు నోటీసులు




**మన వార్త** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.వచ్చే సోమవారం (సెప్టెంబర్ 30) వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా కోర్టుకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాళాల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైడ్రాను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా హైడ్రా అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడ నేలమట్టం చేస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల అమీన్‌పూర్‌లో ఓ భవనాన్ని హైడ్రా కూల్చివేసింది.అయితే, హైడ్రా నేలమట్టం చేసిన ఈ భవనంపై హైకోర్టులో కేసు నడుస్తోంది. దీంతో కోర్టులో విచారణ జరుగుతోన్న భవనాన్ని ఎలా కూల్చివేస్తారని హైడ్రా?పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులో విచారణ ఉన్న భవనాన్ని కూల్చివేడయంపై వచ్చే సోమవారం (సెప్టెంబర్ 30) వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా కోర్టుకు హాజరు అయ్యి సమాధానం చెప్పాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను హైకోర్టు ఆదేశించింది. కాగా, అక్రమ కట్టడాలపై హైడ్రా దూకుడు ప్రదర్శిస్తోన్న వేళ హైడ్రా కమిషనర్?కు హైకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఖానాపూర్ చెరువు ఆక్రమణల

# గుర్తింపు సర్వే షురూ



**మన వార్త** పట్టణంలోని ప్రధాన ఖానాపూర్ చెరువులోని ఆక్రమణల గుర్తింపునకు ఎట్టకేలకు సర్వే ప్రారంభమైంది. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి సర్వే చేపట్టారు.చెరువు విస్తీర్ణం ఎంతవరకు విస్తరించి ఉంది.. ప్రస్తుతం అందులో ఎంత మేర ఆక్రమణకు గురైందనే దాన్ని అధికారులు పాత మ్యాప్‌ల ఆధారంగా పరిశీలిస్తూ సరిహద్దు గుర్తించారు. ఆ వివరాలను తెలిపేలా చెరువులో నిర్మించుకున్న ఇళ్లకు ప్రత్యేక నంబర్లు వేశారు. సుమారు అర కిలోమీటర్ దూరంలో చెరువు ఆక్రమణకు గురైనట్లుగా తేల్చారు. ఖానా పూర్ చెరువు 114 ఎకరాల్లో విస్తరించి ఉండగా అందులో 14 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లుగా ప్రాథమికంగా అంచనా వేశారు. వాటిలో సుమారు 240 ఇళ్లు అక్రమంగా నిర్మించుకున్నట్లుగా గుర్తించారు. శుక్రవారం సర్వేను కొనసాగించి మరిన్ని ఆక్రమణలను గుర్తించనున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ తెలిపారు. ఈ సర్వేలో ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ సంపతి శ్రీనివాస్, ఇరిగేషన్‌శాఖ డీఈ రాథోడ్ విఠల్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది అజీజ్ ఖాన్, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రి పొంగులేటి నివాసంలో ఈడీ సోదాలు



**మన వార్త** తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు చేపట్టారు. శుక్రవారం ఉదయం నుంచి జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో తనిఖీలు చేస్తున్నారు.హిమాయత్‌సాగర్‌లోని పొంగులేటి ఫాంహౌస్, ఆయన కుమార్తె, బంధువుల ఇళ్లలోనూ సోదాలు కొనసాగుతున్నాయి.

## మూసి బాధితులకు అండగా

# చైతన్యపురిలో ధర్నాకు దిగిన ఈటల



**మన వార్త** మూసీ వెంట ఉన్న ప్రాంతాల్లో అధికారుల సర్వేను స్థానికులు అడ్డుకుంటున్నారు. శుక్రవారం హైద్రాబాద్ నగరంలోని కొత్తపేట, చైతన్యపురి ప్రాంతాల్లోని మూసీ వెంట ఉన్న నిర్మించిన ఇళ్లను మార్కింగ్ చేసేందుకు అధికారులు రావడంతో స్థానికులు వారిని వెళ్లగొట్టారు.చైతన్యపురిలో ఓ బాధితుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి యత్నించారు. స్థానికులు ఆయనను అడ్డుకున్నారు. మూసీని ఆక్రమించి నిర్మించిన ఇళ్లను ఖాళీ చేయించి నగరంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బాధితులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉన్నపళంగా ఇళ్లను కూల్చివేస్తాం.. ఖాళీ చేయాలని అంటే ఎలా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బాధితులకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మద్దతు పలికారు. చైతన్యపురిలో బాధితులతో కలిసి ఆయన ధర్నాకు దిగారు.

## గాయపడిన అటవీ అధికారులను

### పరామర్శించిన మంత్రి కొండా సురేఖ



**మన వార్త** తాడ్వాయి నిన్న ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్ లోని దామరవాయి అటవీ కార్యాలయంలో అటవీశాఖ సిబ్బంది పై జరిగిన దాడి ఘటన పై అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.దాడి ఘటనను పిసిసిఎఫ్ డోబ్రియాల్ మంత్రి సురేఖ గారికి ఫోన్లో వివరించారు. గురువారం అర్ధరాత్రి దామరవాయి అటవీ ప్రాంతంలో అక్రమంగా చెట్లను తొలగించి, నేలను చదును చేస్తున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్ళిన ఎఫ్ఎస్ఓ వినోద్, ఎఫ్ బిఓలు శరత చంద్ర, సుమన్ లు జెసిబిని స్వాధీనం చేసుకుని అటవీ కార్యాలయానికి తరలించారని డోబ్రియాల్ మంత్రికి తెలిపారు. ఈ నేపథ్యంలో జెసిబిని స్వాధీనం చేసుకునేందుకు అక్కడికి వచ్చిన నిందితులు అటవీ అధికారుల పై విచక్షణారహితంగా దాడి చేసి లైట్లను, జీపును ధ్వంసం చేసి జెసిబిని తీసుకుని పోయినట్లుగా మంత్రికి వివరించారు. తీవ్ర గాయాలపాలై వరంగల్ జిల్లా గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అటవీ అధికారులు వినోద్, శరత చంద్రలతో మంత్రి సురేఖ ఫోన్లో మాట్లాడారు.వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసానిచ్చారు. వారికి మంచి వైద్యం అందేలా చూడాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అటవీ చట్టాలను అతిక్రమించి, అటవీ అధికారుల పై దాడికి తెగబడి తీవ్ర నేరానికి పాల్పడిన నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు.

## భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం



**హన్మకొండ సెప్టెంబర్27(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** వరంగల్ లోని భద్రకాళీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గని కలిసిన వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానం చైర్మన్ శేషు, ఈవో శేషుభారతి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ మేరకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శ్రీ భద్రకాళీదేవి శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానాన్ని అందజేసిన ఉత్సవాలకు రావాలని ఆలయ ఈవో, చైర్మన్ కోరారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**శంకరపట్నం,సెప్టెంబర్ 27 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి ఎంపీవో ప్రభాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రత్యేక అధికారులు జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రాఘవేంద్ర రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ నరోత్తం రెడ్డి కాంగ్రెస్ యువజన నాయకులు మహమ్మద్ షారుఖ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలు ఆలస్యంగా జరిగాయి.కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రీతి,జూనియర్ అసిస్టెంట్ ఇలియాస్,భవాని,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 27 (మన వార్త ప్రతినిధి )**
సుజాతనగర్ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల 3వ మహాసభ తీట్ల విజయకుమార్ గారి అధ్యక్షతన చింతలపూడి సత్యం భవన్లో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి గారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించాలని కొత్తగూడెం పట్నంలో అక్టోబర్ 21 22 23 తేదీల్లో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ప్రస్తుత కార్పొరేట్ మీడియా మహిళలను కించపరుస్తూ మితిమీరిన అసభ్యకరమైన విధానాల కారణంగా భారతదేశంలో ఏదో ఒక మూలన మహిళలపై విద్యార్థుల పైన లైంగిక దాడులు జరుగుతున్నాయని దీనికి కారణం విశ్రంకలమైన మీడియా వలన ఈ దాడులు జరుగుతున్నాయని ప్రతి మహిళ చాకలి ఐలమ్మల మల్లు స్వరాజ్యం పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మద్దెల శ్రీలక్ష్మి బానోత్ కుమారి సోలం నాగరత్నమ్మ దండు సరిత లిక్కి కళ్యాణి ఈశ్వరమ్మ వాణి వీర్ల జయమ్మ నల్ల గోపు అనురాధ సుగుణ భూక్యరామి బత్తుల కళ్యాణి బానోత్ పులి బానోత్ మోతి వాంకుడోత్ లాలమ్మ డి అచ్చమ్మ ఓర్సు రాధా తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 27( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోని ఖాది బండార్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగంగా జమ్మికుంట రూరల్ గ్రామాలలోని పారిశుధ్య కార్మికులకు డాక్టర్ కార్తీక్ మరియు డాక్టర్ విజయ్ కుమార్ వైద్య పరీక్షలు చేశారు. 53 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికుల హెల్త్ ప్రొఫైల్ హెల్త్ కార్డ్స్ లో నమోదు చేశారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ముగ్గురు కార్మికులను ఆరోగ్య పరీక్షల నిమిత్తం జిల్లా హాస్పిటల్ కి రెఫెరల్ చేశారు. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల గురించి మరియు వృత్తిరీత్యా వారు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య సంరక్షణ కొరకు గ్లౌజ్ లు మరియు భూట్లు తప్పకుండా ధరించాలని సూచించారు.పొగాకు, అంబర్, గుట్కాలకు మరియు మత్తు పదార్థలకు దూరంగా ఉండి ఆరోగ్యన్ని కాపాడుకోవాలని కార్మికులకు సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న కార్మికులకు బ్లడ్ సాంపిల్స్ సేకరించి ల్యాబ్ కి పంపించారు .ఈ కార్యక్రమములో యూనిసెఫ్ డైరెక్టర్ కిషన్, ఎంపీడీఓ భీమేష్ , ఎంపీఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు , స్పెషల్ ఆఫీసర్ నవీన్, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి, ప్రతాప్, ఖాదీ డైరెక్టర్ శ్రీనివాస్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్ డాక్టర్స్ కార్తీక్, విజయ్ కుమార్, సీడీపీఓ సుగుణ, సూపర్ వైజర్స్ సదానందం, కుసుమ కుమారి, పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ, సాయికుమార్ స్టాఫ్ నర్స్, ఏ ఎన్ ఎం రమ, హైమవతి, తిరుమల మరియు ఆషాలు పాల్గొన్నారు.

## విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఎన్నిక



**గంభీరావుపేట సెప్టెంబర్ 27 మన వార్త ప్రతినిధి**
లింగన్నపేట గ్రామ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా సుద్దాల భూమయ్య, ఉపాధ్యక్షులుగా తంగళ్ళపల్లి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా అల్లెపు రమేష్, కోశాధికారి గా లింగం గ్యాలయ్య ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు తంగళ్ళపల్లి ప్రభాకర్ మాట్లాడుతు మాపై నమ్మకం వుంచ్చి నన్ను ఎన్నుకున్నందుకు గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని గ్రామ అభివృద్దే నా ప్రధాన ద్యేయమణి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ఒక్కోటిగా పరిష్కరించుకుంటూ గ్రామ ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని వెల్లడించారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీరూ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 27 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాప్రజల మౌలిక వసతుల కల్పనే లక్ష్యం.కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని. కొత్తగూడెం కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6 నుంచి 12వార్డుల్లో రూ. 4.70కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్లు, పార్కుల నిర్మాణపనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేసి ఇప్పటికే పూర్తయిన పనులకు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గడిచిన పదినెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. త్వరలో మంజూరు కానున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించి గృహ వసతి కల్పిస్తామని తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. మరో 4.30కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరుగుతాయని కూనంనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, నరసింహ, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ఫేహీమ్, సుధాకర్, రంగారావు, రామారావు, దుర్గ, గోపికృష్ణ, ఖయుమ్, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,27,(మన వార్త)**
స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ కోసం సర్వస్వం దార పోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్టలో దత్తాత్రేయ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు.అనంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణగౌడ్,రషీద్, రవీందర్,నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ చారి,బుచ్చిరెడ్డి,సిద్దనోళ్ల సంజీవరెడ్డి,రామకృష్ణ,భరత్, మురళి,శ్యామ్,మహిళా నాయకురాలు కౌసల్య,స్వాతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పనులు ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,27,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,దుండగల్ మున్సిపాలిటీ చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్లో త్రాగునిటీ, రోడ్ల, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (బాత్రూం ల )మరమత్తు ,15 లక్షల రూపాయలతో పనులు ప్రారంభిచిన, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి . గత కొన్ని సంవత్సరాల నుండి చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ బస్తీ వాసలు త్రాగునీరు,సక్రమంగా రోడ్లు, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (బాత్రూంలు ) లేక ఇబ్బందులు ఎదురుకుంటున్న కాలానివాసు దుండిగల్ మైనారిటి సెల్ అధ్యక్షులు ఎండ్ నయీమ్ పాషా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ హన్మంత్ రెడ్డి బస్తీ వాసుల సమస్యలు చెప్పడంతో, ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 15లక్షల రూపాయల తో నిధులు మంజూరు చేపించడం జరిగింది. అనంతరం తాను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ప్రజల పక్షాన పనిచేస్తుంది అని తెలిపారు. చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ లో ఎదురుకుంటున పలు సమస్యలు దుండిగల్ మైనారిటి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నయీమ్ తనతో చెప్పడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు యం. నవీన్ రెడ్డి,చేర్చి గాగ్గిల్లాపూర్ సీనియర్ నాయకులు వై.శ్రీకర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, పద్మారావు,విజయ్,సంజీవరెడ్డి, మైనారిటీ నాయకులు.సమీర్ కాన్, ప్రభాకర్,రాజీవగాంధీ నగర్ సీనేయర్ నాయకులు సైయాద్ అబద్దుల్ రహేమాన్(బాబు), అబద్దుల్ రాఫ్, మహమ్మద్ పాషా(లాలు), సైయాద్ యూసఫ్ యుదీన్,దుండిగల్ మహిళా జనరల్ సెక్రెటరీ ఇర్ఫానా సుల్తానా, నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఇంచార్జి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,27,(మన వార్త)**
స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ కోసం సర్వస్వం దార పోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్టలో దత్తాత్రేయ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు.అనంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణగౌడ్,రషీద్, రవీందర్,నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ చారి,బుచ్చిరెడ్డి,సిద్దనోళ్ల సంజీవరెడ్డి,రామకృష్ణ,భరత్, మురళి,శ్యామ్,మహిళా నాయకురాలు కౌసల్య,స్వాతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పనులు ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,27,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,దుండగల్ మున్సిపాలిటీ చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్లో త్రాగునిటీ, రోడ్ల, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (బాత్రూం ల )మరమత్తు ,15 లక్షల రూపాయలతో పనులు ప్రారంభిచిన, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి . గత కొన్ని సంవత్సరాల నుండి చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ బస్తీ వాసలు త్రాగునీరు,సక్రమంగా రోడ్లు, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (బాత్రూంలు ) లేక ఇబ్బందులు ఎదురుకుంటున్న కాలానివాసు దుండిగల్ మైనారిటి సెల్ అధ్యక్షులు ఎండ్ నయీమ్ పాషా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ హన్మంత్ రెడ్డి బస్తీ వాసుల సమస్యలు చెప్పడంతో, ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 15లక్షల రూపాయల తో నిధులు మంజూరు చేపించడం జరిగింది. అనంతరం తాను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ప్రజల పక్షాన పనిచేస్తుంది అని తెలిపారు. చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ లో ఎదురుకుంటున పలు సమస్యలు దుండిగల్ మైనారిటి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నయీమ్ తనతో చెప్పడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు యం. నవీన్ రెడ్డి,చేర్చి గాగ్గిల్లాపూర్ సీనియర్ నాయకులు వై.శ్రీకర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, పద్మారావు,విజయ్,సంజీవరెడ్డి, మైనారిటీ నాయకులు.సమీర్ కాన్, ప్రభాకర్,రాజీవగాంధీ నగర్ సీనేయర్ నాయకులు సైయాద్ అబద్దుల్ రహేమాన్(బాబు), అబద్దుల్ రాఫ్, మహమ్మద్ పాషా(లాలు), సైయాద్ యూసఫ్ యుదీన్,దుండిగల్ మహిళా జనరల్ సెక్రెటరీ ఇర్ఫానా సుల్తానా, నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉన్న కాక వెంకటస్వామి



**– వర్ధంతి, జయంతి వేడుకలకు ప్రభుత్వం జీవో జారీ**


**మంచిర్యాల్ సెప్టెంబర్ 27 ( మన వార్తా ప్రతినిధి )**
సీనియర్ కాంగ్రెస్ నేత. మాజీ కేంద్రమంత్రి , పేదల ఆకలి కేకలు గుండెచప్పుడు కాక జి వెంకటస్వామి జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారకంగా నిర్వహించేందుకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థి దశ నుంచి ఆరు దశబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేసిన కాక సేవలను ప్రభుత్వం విసృతంగా ప్రచారం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించింది. కాకా సేవలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ప్రణాళికలు రూపొందిస్తుంది. హైదరాబాదులో నివాసం యోగం లేని నిరుపేదలు పుట్ పాతుల పై నిద్రిస్తుంటే చూసి చలించి పోయిన కాక గుడిసెలు ఏర్పాటు చేసి గుడిసెలు వెంకటస్వామిగా వారి గుండెల్లో నిలిచిపోయారు. ఆయన బతికి ఉన్నంతకాలం పేదల పక్షాన పోరాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు సేవ చేశారు. ఆయన తనయులు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, అయినా మనుమడు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలు కాకా స్ఫూర్తితో మరిన్ని సేవలందించడానికి దృష్టి సారించారు. తన తండ్రి ఆశయాలే లక్ష్యంగా పేదలకు మరింత సేవలందించి వారితో మమేకమై పనిచేస్తమని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా విశాఖ చారిటబుల్ ట్రస్టు సేవలను మారుమూల గ్రామంలో విస్తరణజేసి ప్రజలకు భరోసాగా ఉండేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ, సెప్టెంబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
సిరిసిల్ల పట్టణంలో శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

## మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



**వేములవాడ, సెప్టెంబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ ,టీవీ 5, రిపోర్టర్ బుడెంగారి మహేష్ తల్లి ,బుడెంగారి మణెమ్మ, మరణించగా,వారి భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,కిషన్ రెడ్డి, మైలారపు రాము, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,తదితరులు.

## రాజన్నను దర్శించుకున్న భువనేశ్వరి పీఠము స్వామి



**వేములవాడ, సెప్టెంబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
కమలానంద భారతి స్వామి ,భువనేశ్వరి పీఠము స్వామి కి ఆలయ పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. పీఠాధిపతులు ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం ఆలయ ఈ ఓ వినోద్ రెడ్డి వారికి స్వామి వారి కళ్యాణ మండపంలో ప్రసాదాలు అందజేశారు.వారి వెంట ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, నరసింహ చారి, యదులాపురపు శివ ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమం పాల్గొన్న రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి



**వేములవాడ, సెప్టెంబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దాతలసహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1251 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, డీ.ఈ. రఘునందన్ , మైపాల్ రెడ్డి మరియూ ఆలయ సిబ్బందితోపాటు ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గౌంగళ్ళ రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



**(బూర్గంపాడు/ మనవార్త, 27, సెప్టెంబర్ 24)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి పంచాయతీ పరిధిలోని గంద్రగొడ్లపల్లి గ్రామానికి చెందిన మేడిజర్ల సీతమ్మ (40 సం”) భర్త లేటు సమ్మయ్య, భర్త రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ మహమ్మారి కారణంగా మృతి చెందిన విషయం అందరికీ విధితమే ఆ మహమ్మారి క్యాన్సర్ భర్తను మింగింది చాలక భార్యను కూడా బాధిస్తోంది ఏడాది కాలంగా హైదరాబాద్ దవాఖానలో వైద్యం పొందుతుంది ఇటీవల హైదరాబాద్ నుంచి తన గృహానికి చేరుకుంది ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ఉన్న గృహం( తాటాకుల ఇల్లు ) నేల కొరగడం జరిగింది విధి ఈకుటుంబాన్ని అన్ని రకాలుగా చిన్నభిన్నం చేయగా మనవార్త పత్రికలో ప్రచురితం ఆయన ఈ కథనాన్ని చదివిన కొందరు సమస్యను నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బత్తుల కొండారెడ్డికి తెలపగా తన మిత్రుల సహాయంతో 8వేల” రూపాయలు నగదును సీతమ్మకు ఇచ్చి ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి,సభ్యులు ఆవుల నాగర్జున,జింకల రాంగోపాల్ రెడ్డి, సంక సురేష్, స్థానిక గ్రామస్తులు బర్ల ప్రభాకర్, పొందు శ్రీను మరియు ఆశ కార్యకర్త (గండూరితిరుపతమ్మ) గ్రామస్తులు పాల్గొన్నారు.

## సభ్యుల సహకారంతో లాభాల భాటలో మెట్పల్లి సహకార సంఘం



**శంకరపట్నం,సెప్టెంబర్ 27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
సభ్యుల సహకారంతో మెట్పల్లి సహకార సంఘం లాభాల బాటలో పయనిస్తుందని సంఘం చైర్మన్ ప్రొద్దుటూరి సంజీవరెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మెట్పల్లి సహకార సంఘం సమావేశం మొలంగూర్ గోదాం ఆవరణలో శుక్రవారం జరిగింది.ఈ సమావేశంలో సంఘం యొక్క ఆర్థిక లావాదేవులను సీఈవో సదయ్య నివేదిక చదివి వినిపించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. సహకార సంఘంలో తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించి సంఘం తోడ్పాటుకు సభ్యులు సహకరించాలని సూచించారు. ఇటీవల ఏడు కోట్ల మేర పంట రుణాలు ప్రభుత్వ మాఫీ చేసిందని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. సభ్యులకు ద్విచక్ర వాహనాలు, కార్లు,ట్రాక్టర్ల పై రుణాలు అందిస్తున్నామని తెలిపారు. సంఘ సభ్యుల పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు విదేశీ విద్య రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాలను సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పొద్దుటూరి సంజీవరెడ్డి,సీఈవో సదయ్య,పాలకవర్గ సభ్యులు, బోడ సుధాకర్,బోనగిరి ఐలయ్య,కవ్వ పద్మ,మాడ రాజిరెడ్డి,కాల్వ వెంకటరమణారెడ్డి, కాటం బుచ్చిరెడ్డి,అంగిడి సారయ్య,బత్తుల రవి,గ్రామ పెద్దలు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం..



**–నేడు ప్రజా భవన్ లో ప్రవాసి దివాస్ ప్రారంభం..**
**–ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ, సెప్టెంబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
గల్ఫ్ కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు,శుక్రవారం హైదరాబాద్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రవాసి ప్రజావాణి గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభం చేసిన నేపథ్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు,వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మిక శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికులక కోసం వారి సంక్షేమం కోసం సెప్టెంబర్ 17 న జీవోను తీసుకువచ్చారు,నేడు హైదరాబాద్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రవాసి ప్రజావాణి గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కౌంటర్ ను బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చే ప్రారంభం చేసుకోవడం శుభ పరిణామం,గల్ఫ్ లో ఏ కారణం చేత మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుంది,గల్ఫ్ కార్మికులకు ఏవైనా ఇబ్బంది ఎదురైతే వారి సమస్యల పరిష్కారం కోసం ఒక సలహా మండలి ఏర్పాటు చేయడం జరిగింది,గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది,గతంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో గల్ఫ్లో మృతి చెందిన కార్మికులకు లక్ష ఎక్స్గ్రేషియా ఇస్తే మళ్లీ రేవంత్ రెడ్డి హయాంలో ఇవ్వడం జరుగుతుంది.ఇప్పటికే వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్ లో మృతి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుండి వారికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరిగింది,కెసిఆర్ గతంలో రాజన్న ఆలయానికి ఏట 100 కోట్లు ఇస్తానని, ముంపు గ్రామాల ప్రజలకు డబల్ బెడ్రూమ్ ఇస్తారని మోసం చేశారు,నిన్నటి రోజున కేటీఆర్ మాట్లాడుతూ ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా మనమడిగా వచ్చానని మాట్లాడడం విడ్డూరంగా ఉంది,ఇదే ముంపు గ్రామం కొదురుపాక లో చిన్నప్పుడు ఆడుకున్న నువ్వే అధికారంలో ఉన్నప్పుడు గ్రామస్తులు పడుతున్న బాధలను మీ తండ్రి ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదన్నారు,గల్ఫ్ కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను,ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంటుందన్నారు.

## పర్యవరణ అడవి చైన్స్ అండ్ టెక్నాలజీ



**గంభీరావుపేట సెప్టెంబర్ 27 మన వార్త ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా లో నేషనల్ గ్రీన్ కోర్పు “పర్యావరణ అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్.పాఠశాల విద్యార్థుల కోసం జిల్లాస్థాయి “వేస్ట్ టు వెల్త్” ప్రదర్శన కార్యక్రమం ఈరోజు సిరిసిల్లలోని స్థానిక వెంకంపేట పాఠశాలలో జడ్పి.హెచ్.ఎస్ గోరింటాల పాఠశాల నుంచి విద్యార్థులు ప్రదర్శించనైనది జిల్లాస్థాయిలో అన్ని ఉన్నత పాఠశాలలు పోటీ ప్రదర్శనలో పాల్గొన్నారు, అందులో గంభీరావుపేట మండలంలోని గోరంటాల గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు ఉత్తమ బహుమతిగా ఎంపిక కాబడినది .ఇట్టి ప్రదర్శనకు 3000 రూపాయలు బహుమతిగా మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఇండియన్ గవర్నమెంట్ ద్వారా బహుమతి ని గౌ. జిల్లా అదిగారి గారిచే అందించనైనది. ఇట్టి ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి ఉపాధ్యాయులు పి. బాల్ రెడ్డి. కె సంధ్య. వి.మాధవి దేవి యం.రజిత. కె భాగ్య లక్ష్మి. వి అరుణ.ఏస్. ఇందిర. అభినందించారు.

## బిగ్ టీవీ ఉచిత ఆరోగ్య శిభిరానికి విశేష స్పందన




**జహీరాబాద్, సెప్టెంబర్ 27 ( మన వార్త):** బిగ్ టీవీ ఆధ్వర్యంలో బాలాజీ హాస్పిటల్ వారి సహకారంతో జహీరాబాద్ శాంతినగర్ కేజీఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ ఎస్ఐ యం కాశీనాథ్ లు ముఖ్య అతిధులుగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ అందరూ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకుని, వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆరోగ్య శిభిరంలో బాలాజీ ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ ఖాజామియా, అజ్మత్, మాజీ కౌన్సిలర్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాఫర్, నందకిశోర్ యాదవ్, హన్మంత్ యాదవ్, పాషా, జగన్, అబ్దుల్ కరీం, హరికృష్ణ, తుకారాం, బాలాజీ ఆసుపత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంపతులకు కృషి చేస్తాంకొత్తగూడెం ఎమ్మెల్యేకామ్రేడ్ కూనం నేనిసాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 27( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం,సంస్థలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి మరియు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపదల కోసం అహర్నిశలు కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు తెలిపారు.శుక్రవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో రైటర్ బస్తి సివిల్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కి అభినందన సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కీలకంగా ఉందని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత అసెంబ్లీలో అవకాశం వచ్చినప్పుడల్లా అలాగే ప్రత్యేకంగా ముఖ్యమంత్రి తో ఉప ముఖ్యమంత్రి తో పలు దపాలుగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి అనేక సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.గత అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు ఎంతో ఆర్థిక దోపిడీకి,వివక్షతకు గత ప్రభుత్వంలో గురి అయ్యారని నేడు ఎమ్మెల్యేగా తాను మరియు గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడిగా అహర్నిశలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మొదటగా లాభాలలో కొంత పారితోషికాన్ని కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చే విధంగా ప్రభుత్వంతో,యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించడం జరిగిందని దాని ఫలితంగానే నేడు ప్రతి కాంట్రాక్టు కార్మికునికి 5000 రూపాయలు దసరా పండుగ కానుకగా ఇవ్వనున్నారని అన్నారు. భవిష్యత్తులో వేతనాలుపెంపుదలకు,కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ మెరుగైన వైద్యం అందించడానికి, నివాసానికి అవసరమైన కంపెనీ క్వార్టర్స్ సాధించేందుకు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.అందరూ ఐక్యంగా ఉండాలనిపిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధికారులు యూనియన్ నాయకులు కూనంనేని సాంబశివరావుని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలను అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా,సింగరేణి కార్పొరేటు సివిల్ డివైజియం పి రాజశేఖర్,జెఇ సివిల్ కరుణాకర్ రెడ్డి, జెటిఓ సాంబశివరావు,గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ఉపాధ్యక్షులు కిష్టాపర్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,లగడపాటి రమేష్ జోసెఫ్,ఐఎఫ్ టీయు నాయకులు పి సతీష్ మరియు సూపర్వైజర్లు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ, సెప్టెంబర్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో కట్టా రాజయ్య ఫంక్షన్ హాల్ నందు జిల్లా మహిళలు పిల్లలు వికలాంగులు ,వయోవృద్ధుల శాఖ వారి ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన సామూహిక సీమంతం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు,ప్రభుత్వ విప్ చిన్నారులతో సరదాగా గడిపారు,అనంతరం పిల్లలకి అన్న ప్రసన నిర్వహించారు.

## డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎక్స్టెన్షన్ లెక్చర్



**గంభీరావుపేట సెప్టెంబర్ 27 మన వార్త ప్రతినిధి** డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎక్స్టెన్షన్ లెక్చర్ నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గురుచరణ్ దాసు మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు భవిష్యత్తులో ఉ ఒడేటువంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని వాటికి తగ్గట్టుగా స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని వివిధ సూచనలు చేశారు. వారి కెరియర్ కు సరిపోయే వివిధ రకాల నైపుణ్యాల గురించి ఆయన విద్యార్థులకు తెలియజేశారు. కంప్యూటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా విద్యార్థులు సాఫ్ట్వేర్లపై ప్రావీణ్యం పెంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి విజయలక్ష్మి వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఓ కు సన్మానం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 27( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండల విద్యాధికారి గా అదనపు బాధ్యతలు చేపట్టిన మంతెన హేమలత ను జమ్మికుంట మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ మాట్లాడుతూ మేడం పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఎం ఈ వో మాట్లాడుతూ ఏసమస్య ఉన్న నా దృష్టికి తీసుకరావాలని,ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ మన మండలం జిల్లాలో ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ గుడిమిల్ల బలరాం ,దెబ్బేట రవీందర్,ఎం నాగరాజు,డి నాగరాజు ,ఎండి రజాక్ , వేణుగోపాల్ ,రాజి రెడ్డి ఏ.శ్రీనివాస్,విజయ్ మరియు మహిళా ఉపాధ్యాయులు జ్యోతి , శ్యామల, అనిత,రాణి, సునీత పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు అనిర్వచనీయం..




**జమ్మికుంట, సెప్టెంబర్ 27( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ తిరుగుబాటులో పాల్గొన్న భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడుతెలంగాణ ఉ ద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు,కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఆచార్య కొండ లక్ష్మన్ బాపూజి 109వ జయంతి వేడుకలను జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు,కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మెన్,కమిషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్గా, మంత్రిగా వివిధ హోదాల్లో పేదలకు సేవ చేయడంతో పాటు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బాపూజీ ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని, అయన చూపిన బాటలో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, కౌన్సిలర్లు రావికంటి రాజు, దయ్యల శ్రీనివాస్, భోగం సుగుణ, పొనగంటి విజయలక్ష్మి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పోస్టర్లు బ్యాన్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి,సెప్టెంబర్28,(మనవార్త)** హైదరాబాద్ లో పోస్టర్లు బ్యాన్ చేయాలని వాల్ పోస్టర్లు, వాల్ పెయింటింగ్స్‌పై సీరియస్‌గా వ్యవహరించాలని సర్క్యులర్ జారీ చేసిన కమిషనర్ ఆమ్రపాలి. సినిమా థియేటర్ వాళ్ళు కూడ ఎక్కడా పోస్టర్లు అతికించకుండ చూడాలని డిప్యూటీ కమిషనర్లకు ఆదేశం. పోస్టర్లు వేస్తే జరిమానా విధించాలని ఆదేశించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి.

## పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ



**శంకరపట్నం,సెప్టెంబర్ 27 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ మాధవరావు ఆధ్వర్యంలో శు క్రవారం విద్యార్థినీ విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీవన్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పరస్పర అభివృద్ధిలో పలుపంచుకుందాం....




**-గ్లోబల్ సిటీ హైదరాబాద్ కు పెట్టుబడులతో తరలిరండి...**
**-అమెరికన్ కంపెనీలతో కలిసి తెలంగాణ వ్యాపార బంధాలు మరింత బలోపేతం...**
**-వినూత్న ఆవిష్కరణలు, నిలకడతో కూడిన అభివృద్ధి కి బాటలు వేద్దాం...**

**మంచిర్యాల్ సెప్టెంబరు 27 ( మన వార్త ప్రతినిధి )** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పునరుత్పాదక విద్యుత్, వస్తు ఉత్పత్తిలో ఎంతో ముందు చూపుతో పురోగమిస్తున్న తెలంగాణ రాష్ట్రం అమెరికన్ కంపెనీల భాగస్వామ్యాన్ని సహకారాన్ని కోరుతోందని, గ్లోబల్ సిటీ హైదరాబాద్ కు పెట్టుబడులతో తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధనశాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు అమెరికన్ కంపెనీలకు పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్ వెగాస్ లో జరుగుతున్న మైన్ ఎక్స్ పో 2024 అంతర్జాతీయ సదస్సులో ఆయన గురువారం నాడు (సెప్టెంబర్ 26) ప్రపంచ వ్యాప్త వ్యాపార దిగ్గజ కంపెనీల ప్రతినిథులు, ప్రముఖ అమెరికన్ కంపెనీల ప్రతినిథుల సమావేశాలలో ఆయన మాట్లాడారు. భారతదేశ ఆర్థిక పురోగతిలో అమెరికన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయని, ముఖ్యంగా తెలంగాణలో దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్ బుక్, ఆపిల్ సంస్థలు హైదరాబాద్ ను తమ స్వస్థలంగా భావిస్తూ.. వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని తద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఐటీ కేంద్రంగా, ఇన్నోవేషన్ హబ్ గా రూపుదిద్దుకున్నదని తెలిపారు. రాష్ట్రప్రభుత్వ వ్యాపార అనుకూల విధానాలు, నైపుణ్యం గల మానవ వనరులు, చక్కని మౌలిక సదుపాయాలు గల హైదరాబాద్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం కానున్నదని కనుక అమెరికన్ కంపెనీల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటూ పెట్టుబడులతో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రత్యేకతను వివరిస్తూ ఈ మహానగరం టెక్నాలజీ హబ్ గానే కాకుండా ఫార్మాసిటీ రంగంలో గ్లోబల్ లీడర్ గా ఉంటుందన్నారు. కరోనా విపత్కర సమయంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, అరబిందో ఫార్మా, బైలాజికల్-ఇ, భారత్ బయోటెక్ వంటి కంపెనీల ఆవిష్కరణలతో "వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్" గా, ఈ నగరం ప్రపంచ ఖ్యాతి గడిచిందన్నారు. ఐటీ అభివృద్ధిలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఆవిష్కరణ జరుగుతోందని. మైనెక్స్ 2024 లో గురువారం నాడు (సెప్టెంబర్ 26) ఆయన ఆస్ట్రేలియాకు చెందిన డోపల్ మేర్ కంపెనీ స్టాల్ ను సందర్శించారు. ఈ కంపెనీ రూపొందించిన అత్యాధునిక బొగ్గు మరియు ఓవర్ బర్డెన్ రవాణా బెల్టులను, వాటి పనితీరును పరిశీలించారు. సౌత్ ఆఫ్రికా, స్విజర్లాండ్, గ్యాటిమల వంటి దేశాలలో తమ కంపెనీ బెల్టులతో జరుగుతున్న రవాణా ప్రక్రియను స్టాల్ నిర్వాహకులు వివరించారు.

## మాదిగలపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి




**హసనర్తి సెప్టెంబర్ 27(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** మాదిగల పైన అనేచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే నాగరాజ్ క్షమాపణ చెప్పాలని ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ అన్నారు. హసన్పర్తి మండల కేంద్రంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ కేవలం మాలల ఓట్లతోనే గెలిచానని చెప్పిన ఎమ్మెల్యే నాగరాజ్ తక్షణమే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచి గెలవాలని సవాలు విసిరారు. రాజ్యాంగబద్ధమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి రాజ్యాంగం మీద ప్రమాణం చేసి నిండు అసెంబ్లీలో ఏ కులానికి ఏ మతానికి ఏ వర్గానికి అనుకూలంగా ఉండనని అన్ని కులాలను సమానంగా చూస్తానని భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఇప్పుడు కేవలం ఒక మాల మహానాడు అధ్యక్షుడిగా మాట్లాడుతున్న కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ గారు ఏనాడు మాలలకు టికెట్ ఇవ్వద్దని చెప్పలేదని కేవలం జనాభా దామాషా ప్రకారం మాత్రమే మాదిగలకు టికెట్లు ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ గారు కోరారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మరియు ఎమ్మెల్యే వివేకు తమకు మంత్రి పదవి తెచ్చుకోవడం కోసం బయటికి మాలల కోసం మాట్లాడుతున్నట్టు మాల సమాజాన్ని నమ్మిస్తున్నారని మాల సమాజం అలర్ట్ గా ఉండాలని ఆయన మాల సమాజానికి విజ్ఞప్తి చేశారు. కె ఆర్ నాగరాజు వే శరత్ గా మాదిగలకు మరియు మందకృష్ణ మాదిగ కు క్షమాపణ చెప్పి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం కె ఆర్ నాగరాజు మీద మాదిగల ఉద్యమం ఉ ధృతం చేస్తామని కేఆర్ నాగరాజ్ వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఏ మాదిగ బస్తీలోకి రాకుండా మాదిగలు అడ్డుకొని తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. రేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ , ఎర్ర రాము మాదిగ , ఎల్లేష్ మాదిగ , ఎంఎస్పి మండల నాయకులు మంద వీరస్వామి మాదిగ నాయకులు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నందిపాక అరవిందు మాదిగ చింతగట్టు గ్రామ అధ్యక్షుడు రాజారపు స్మారత్ తదితరులు పాల్గొన్నారు మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలి



**- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హన్మకొండ సెప్టెంబర్ 27(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండ జిల్లాకు సంబంధించిన ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి అధికారులు తోడ్పడాలని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య, తదితర శాఖలకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ భూముల వివరాల నివేదికను అందజేయాలన్నారు. ఈ రెండు మండలాలలో అక్రమ మైనింగ్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కూడా ఆక్రమణకు గురి కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. భూముల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. వేలేరు మండలానికి సంబంధించి తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. వేలేరులోని కస్తూర్బా పాఠశాల భవనంపై మరో అంతస్తు నిర్మాణం చేయాలని కేజీబీవీ ప్రిన్సిపల్ కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులను అందించాలని కలెక్టర్ కు సూచించారు. దీనిపై కలెక్టర్ ప్రావీణ్య వెంటనే స్పందించి ఎస్డీఎఫ్ నుంచి నిధులను కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి కావాల్సిన నిధులను అందజేస్తానని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భీమా హెల్త్ కార్డుల పంపిణీ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 27( మన వార్త ప్రతినిధి):** స్వచ్ఛతే హీ సేవా కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలం లోని అన్ని గ్రామ పంచాయితీ లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వావిలాల ఖాదీ ప్రాంగణంలో హెల్త్ చెకప్, హెల్త్ కార్డు ల పంపిణీ మరియు ఇన్స్యూరెన్స్ పత్రాలను అదనపు కలక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీమేష్, మెడికల్ అధికారులు,పంచాయతీ సెక్రటరీ లూ, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..



**-మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 27( మన వార్త ప్రతినిధి):** పచ్చదనం,పరిశుభ్రత మనందరి బాధ్యత, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా వుంచుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు సూచించారు.స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలోని పార్క్ లోని సిబ్బందితో కలిసి చైర్మన్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూఇల్లు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎం డీ అయాజ్,మేనేజర్ జీ రాజిరెడ్డి,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, హెల్త్ అసిస్టెంట్ మహేష్,శ్రీనివాస్, కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే



**శంకరపట్నం,సెప్టెంబర్ 27 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కేశవపట్నం నుండి పాపయ్యపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాపయ్యపల్లి వాసులతో కలిసి కేశవపట్నం కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణకు వినతిపత్రం అందించారు.ఎన్నో ఏళ్లుగా మా గ్రామానికి సరైన రోడ్డు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని, కేశవపట్నం నుండి చెర్లపల్లి వరకు బిటి రోడ్డు తో పాటు మధ్యలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పాపయ్యపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండారి తిరుపతి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సధానందం, యువజన కాంగ్రెస్ కార్యదర్శి గొడిశాల ప్రవీణ్, పాపయ్యపల్లి గ్రామస్తులు ఉన్నారు.

# ఎల్లారెడ్డిపేట నాటు సారా సామాగ్రి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



**గంభీరావుపేట సెప్టెంబర్ 27 మన వార్త ప్రతినిధి** నాటుసారకు ఉపయోగపడే సామాగ్రిని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నామని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ కు తెలిపారు కామారెడ్డి మండల మాచారెడ్డి గ్రామానికి చెందిన అజ్మీర నాజం అనే వ్యక్తి తన కారులో గంభీరావుపేట మండలంలో నాగం పేట లింగన్నపేట లక్ష్యం పురం తండాల వారికి ,నాటు సారాతయారీ ఉపయోగపడే ,సామాగ్రిని తరలిస్తూ శుక్రవారం ,పట్టుబడ్డాడు అతనిపై కేసు ,నమోదు చేసి ,చేస్తున్నామని సీఐ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు..




**జమ్మికుంట, సెప్టెంబర్ 27( మన వార్త ప్రతినిధి):** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్ అధ్యక్షతన కళాశాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో వ్యారచన క్విజ్ పోటీలు నిర్వహించారు.పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల వయసు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీలంక, మలేషియా, మాల్దీవులు, థాయిలాండ్ లాంటి దేశాలు పర్యాటక రంగంపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. పర్యటరంగం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి అకాడమీక్ కోఆర్డినేటర్ రాకేంద్రం,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



**మహమ్మదాబాద్ , సెప్టెంబర్ 27 (మన వార్త ప్రతినిధి ) :** స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రహమత్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారు ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సీజనల్ రోగాలు రాకుండా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులందరికీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, గిరిజ, అంబదాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థను అరికట్టి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి



**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**

**హసన్ పర్తి సెప్టెంబర్ 27(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** పాలకవర్గాలు అవలంబిస్తున్న దివాలా కోరు ఆర్థిక విధానాల వలన బ్లాక్ మార్కెట్ వ్యవస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతూ రైతు పండించినటువంటి పంటలకు, కూరగాయలకు మద్దతు ధర చెల్లించకుండా వచ్చినటువంటి వాటిని బ్లాక్ మార్కెట్ చేస్తూ కృత్రిమ కొరతను సృష్టిస్తూ ఉల్లిగడ్డ ఎల్లిగడ్డ పప్పులు నూనెలు ఇతర నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలు విపరీతంగా పెంచడం మూలంగా మధ్యతరగతి పేద ప్రజలు తీవ్ర ఆర్థిక భారంతో ఇబ్బందుల పాలవుతున్నారని, వెంటనే పెరిగిన ధరలను తగ్గించి పేదలని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఐ సీనియర్ నాయకులు మోతి లింగారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టి ధరలను దించాలని, తద్వారా వినియోగదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర గిట్టుబాటు ధర లేక పండించినటువంటి రైతాంగాన్ని ఒకవైపు మధ్య దళారీ వ్యవస్థ దోపిడీ చేస్తుండగా బ్లాక్ మార్కెట్ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తూ విపరీతంగా ధరలు పెంచి వినియోగదారులను విపరీతంగా దోచుకోవడం జరుగుతున్నదని, ఈ దోపిడి పై ప్రజలు తిరుగుబడక ముందే ధరలను దించి పేదలని ఆదుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం హసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన జరగగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి, మైనార్టీ నాయకులు షేక్ బాబు, జయగిరి సిపిఐ కార్యదర్శి గడ్డం చంద్రమౌళి, కనకయ్య శ్రీలత పాల్గొన్నారు.

# వయో వృద్ధులు మార్గదర్శకులు




**- వయో వృద్ధుల వారాంతపు అవగాహన సదస్సులో భాగంగా వాకథాన్**

**- ఆర్టీసీ బస్సులో వారికి కేటాయించిన సీట్లలో వారిని కూర్చోనిద్దాం**

**- అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి**

**హన్మకొండ సెప్టెంబర్ 27(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** వయో వృద్ధులు మన జీవితానికి మార్గదర్శకులని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట్ రెడ్డి అన్నారు.వయో వృద్ధుల వారాంతపు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రోజున పద్మశ్రీ నేరెళ్ల వేణు మాధవ్ కళా ప్రాంగణం నుండి హనుమకొండ బస్ స్టేషన్ వరకు వాకథాన్ కార్యక్రమం జిల్లా మహిళలు పిల్లలు వయో వృద్ధులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, అనంతరం జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి అధ్యక్షతన హనుమకొండ బస్ స్టేషన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మన తాతలు తండ్రుల నుండి మనకు తెలియని విషయాలు ఎన్నో తెలుసుకున్నామని వారు జ్ఞాన సంపున్నులని, వారు వారి జీవిత అనుభవ సత్యాలే నేడు మార్గదర్శకంగా నిలిచాయని అయితే ప్రస్తుత సమాజం అభివృద్ధి దిశలో ముందడుగు వేస్తున్న క్రమంలో మనిషి యాంత్రిక జీవితానికి అలవాటుపడి మానవ విలువలను మరచి వయో వృద్ధులను చిన్న చూపు చూడడం తల్లి తండ్రులను పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ డిపో మేనేజర్లు భూక్య ధరంసింగ్, వి మోహన్ రావు,డిప్యూటి ఆర్ఎంవో కేశరాజు భానుకిరణ్, సూపరింటెండెంట్ జి లక్ష్మి కాంత్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, సిడిపిఓ విశ్వజ,ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వంచ రాజ్యలక్ష్మి, కవిత, సృజన, జ్యోతి, వయో వృద్ధుల సంక్షేమ సంఘ నాయకులు పిఎల్ఎన్ రావు, పెండ్యాల బ్రహ్మయ్య,సరళ పగడాల,తెరాల యుగేందర్,ఎఫ్ ఆర్ వో రవి కృష్ణ, రజిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు, మార్కెట్ విధానాలపై రైతులకు అవగాహన సదస్సు..




**సెప్టెంబర్ 27 ఇల్లందకుంట (మన వార్త ప్రతినిధి )** ఆయిల్పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానవన అధికారి ఆర్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. జమ్మికుంట క్లస్టర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతులకు భావితరాల పంటగా పేర్కొన్నారు. సాంప్రదాయ నూనె గింజల కంటే 4 నుంచి 5 రేట్ల అధిక దిగుబడి ఉంటుందన్నారు. పంట సాగుకు అనుకూలమైన పరిస్థితులు, దిగుబడి వచ్చు విధానం, అమ్ముకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం, మొక్కకు ఇవ్వవలసిన పోషకాలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు, గెలలు కోసే విధానం అంతర పంటలతో వచ్చే ఆదాయం గురించి క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వం నుండి కల్పించిన సబ్సిడీ ని ఉపయోగించుకుని రైతులు ఈ పంటను నాటుకోవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి బి. మంజువాణి, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, ఏఈవో రాజేష్, రాంప్రసాద్, అచ్యుత్, లోహియా ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలి



**-కుడా మాజీ చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్**

**-ఆచార్య గడ్డం భాస్కర్**

**కమలాపూర్ సెప్టెంబర్ 27(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** కొండా లక్ష్మణ్ బాపూజీ ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని మాస్టర్ జి డిగ్రీ కళాశాలలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అతిధుల చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఈయన చేసిన కృషిని గుర్తించిన ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాజకీయ వేత్తగా బహుభాషా కోవిదుడిగా బాపూజీ చూపిన మార్గం ఆదర్శనీయమన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుడు బాపూజీ అని ఆయన గుర్తు చేశారు. గైర్ ముల్కీ ఉద్యమంలో గర్జించిన తెలంగాణ వీరుడు బాపూజీ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బ్రిటిష్ వారు, తెలంగాణలో నిజాం సర్కారు పాలిస్తుండేవారని నిజాం కు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ఎందరో మహానుభావులు చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ పాలనకు విముక్తి కల్పించేందుకు ముందుండి పోరాడిన వ్యక్తులు అని ఆయన గుర్తు చేశారు. ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణాలో వెట్టి చాకిరి,బానిసత్వం అక్షరాస్యత లేని రోజుల్లోనే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమానికి మార్గదర్శకుడని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికి బీసీల్లో తగిన ప్రాధ్యాన్యత లేక పోవడం శోచనీయమన్నారు. బాపూజీని కలిసిన తీపి జ్ఞాపకాన్ని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జీ. దామోదర్, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, రిటైర్డ్ డీ ఈ ఓ చంద్రమోహన్ సిహెచ్. సూర్యనారాయణ, అరవింద శర్మ, ఎం ఎం మూర్తి, కోమటి లక్ష్మీనారాయణ, బండ వివేకానంద తదితరులు పాల్గొన్నారు.